

విజన్ పక్షం

PRGI.TGBIL/26/A0206



అమెరికా, ఇజ్రాయెల్ మాకు నష్టపరిహారం చెల్లించాలి: ఇరాన్ సుప్రీం లీడర్ డిమాండ్

సంపుటి:-01, సంచిక:-147 ఆదివారం 25-10-2026, పేజీలు:-4, వెల: 2/-, ఎడిటర్:- ఎల్లని రాజేశ్వర్ గౌడ్ , పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

పీసుమామిడి పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి..

సమగ్ర విచారణకు డిమాండ్

జిలెటిన్ స్టిక్స్ పేలి ఏడుగురి మృతి

l అల్లూరి జిల్లాలో రోడ్డు పనుల వద్ద భారీ పేలుడు

l అత్యంత బాధాకరమన్న జగన్

l అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.

l అనంతగిరి మండలం పీసుమామిడి ఘాట్ రోడ్డులో నిర్మాణ పనుల్లో భాగంగా జిలెటిన్ స్టిక్స్ పేలడంతో ఏడుగురు మృతి చెందారు.



అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అనంతగిరి మండలం పీసుమామిడి ఘాట్ రోడ్డులో నిర్మాణ పనుల్లో భాగంగా జిలెటిన్ స్టిక్స్ పేలడంతో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో, విధి నిర్వహణకు వెళుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కూడా ఉండటం మిగతా 2లో

ఆ పరీక్షను వాయిదా వేయాలి..

సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శనివారం బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు.

తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయొద్దని సూచించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు శనివారం బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. మిగతా 2లో

మీది బయటి రాష్ట్రాల బౌన్సర్ల బలం...

మాది కోట్లాది ప్రజల విశ్వాస బలం

విధ్వంసం వైసీపీ నైజం... అభివృద్ధి కూటమి లక్ష్యం"

l స్థానిక ఎన్నికల భయంతోనే మాజీ సీఎం జగన్ మోహన రెడ్డి కుట్రలు..నాడు అడ్డగోలు ఏకగ్రీవాలు... నేడు ఏకగ్రీవాలపై నీతులు

l ఓటమి భయంతోనే కోర్టుల చుట్టూ జగన్ తిరుగుతున్నారు...ప్రజల తీర్పును కోర్టు కేసులతో అడ్డుకోలేరు- మంత్రి దుర్గేష్ మండిపాటు



అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకోవాలన్నదే మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని, ఎన్నికలంటే ఓటమి భయం పట్టుకోవడంతో కుట్రలు పన్నుతున్నారని మంత్రి కందుల దుర్గేష్ ఫైర్ అయ్యారు. ఎన్నికలు జరగడం జగన్ కు ఏమాత్రం ఇష్టం లేదని మిగతా 2లో

పినకోట పేలుడు ఘటన.. అధికారులకు

హోంమంత్రి అనిత ఆదేశం



v పేలుడు ఘటన అత్యంత బాధాకరం: హోం మంత్రి

v అల్లూరి సీతారామరాజు జిల్లా పినకోట పేలుడు ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆమె ఫోన్లో మాట్లాడి.. గాయపడినవారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు.

v ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని హోంమంత్రి అనిత ఆదేశించారు

అల్లూరి సీతారామరాజు జిల్లా పినకోట పేలుడు ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. మిగతా 2లో

స్థానిక ఎన్నికలపై జగన్ ది 'హిట్ అండ్ రన్' ధోరణి: సీఎం చంద్రబాబు

స్థానిక ఎన్నికలను ఆపేందుకు 59 పిటిషన్లు.. వైసీపీపై సీఎం చంద్రబాబు ఆగ్రహం

వైసీపీ హయాంలో జరిగిన ఘటనలపై 'అదే హింస.. అవే అబద్ధాలు' పేరుతో బుక్‌లెట్ విడుదల

గత ఐదేళ్లలో శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని చంద్రబాబు ఆరోపణ

ప్రజల నమ్మకంతో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నామని వెల్లడి

కోల్పోయిన బ్రాండ్ ఏపీని పునరుద్ధరించి, పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని స్పష్టీకరణ

వైసీపీ అధినేత జగన్ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో జగన్ 'హిట్ అండ్ రన్' విధానాన్ని అవలంబించారని, క్రిమినల్ లిటిగెంట్‌గా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు.

ఈ మేరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై 'అదే హింస.. అవే అబద్దాలు.. అవే అరాచకాలు..' పేరుతో ఓ బుక్‌లెట్‌ను, సంబంధిత వీడియోలను ఆయన విడుదల చేశారు

నీ తండ్రి ఇచ్చిన ఆస్తిని

చెల్లెలికి ఎందుకివ్వవు'

జగన్‌కు చంద్రబాబు సూటి ప్రశ్న



వైసీపీ అధినేత జగన్ తీరుపై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో జగన్ 'హిట్ అండ్ రన్' విధానాన్ని అవలంబించారని, క్రిమినల్ లిటిగెంట్‌గా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. మిగతా 2లో

ఏపీ వైపు దూసుకొస్తున్న తుపాను..

మూడు రోజులు భారీ వర్షాలు



8 తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది.

8 ఇది రాత్రిలోగా వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. ఇది రాత్రిలోగా వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అనంతరం ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ రేపు తీవ్ర వాయుగుండంగా మిగతా 2లో

కాంగ్రెస్‌ను డెమొక్రాట్లు గెలిస్తే.. ఎలా దారికి తెచ్చుకోవాలో నాకు తెలుసు: ట్రంప్ హెచ్చరిక

l నవంబర్ ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే వీటో అధికారం వాడతానన్న ట్రంప్

l ప్రతి చట్టాన్ని వీటో చేసి చర్చలకు వచ్చేలా చేస్తానని వ్యాఖ్య

l రాజకీయ ప్రతిష్టంభన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయదన్న ట్రంప్

l రిపబ్లికన్లే గెలుస్తారని ధీమా వ్యక్తం చేసిన అమెరికా అధ్యక్షుడు



అమెరికాలో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో ఒకవేళ రిపబ్లికన్లు ఓడిపోయి, డెమొక్రాట్లు కాంగ్రెస్‌లో ఆధిక్యం సాధిస్తే తన వ్యూహం ఎలా ఉంటుందో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. డెమొక్రాట్లు ప్రతిపాదించే మిగతా 2లో

చైనాకు క్లీన్ చిట్లు చాలు.. నిజాలు చెప్పండి!

l ప్రధాని మోదీకి కాంగ్రెస్ అధ్యక్షుడు సూటి ప్రశ్నలు

l 'అరుణాచల్‌లో పీఎల్ఏ కవ్వింపు చర్యలు' వ్యాఖ్యలపై ఖర్గే ఆందోళన

l టాక్సింగ్ సమీపంలో చొరబాట్లను ఎందుకు దాచిపెట్టారని నిలదీత

l గల్వాన్ ఉదంతం తర్వాత చైనా నుంచి 102 శాతం పెరిగిన దిగుమతులు



కేంద్ర ప్రభుత్వం చైనాకు పదేపదే క్లీన్ చిట్లు ఇవ్వడం ఆపి, సరిహద్దుల్లోని వాస్తవ పరిస్థితులపై దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. దౌత్యపరమైన చర్చలు, సమావేశాల పేరుతో కేవలం ఫోటోలకు మిగతా 2లో

ఏబీవీ సలహాలు స్వీకరిస్తా..

అలాంటి పోస్టులను పట్టించుకోను



T కులాల మధ్య చిచ్చు పెట్టే సోషల్ మీడియా పోస్టులను పట్టించుకోనన్న రాధా

T తాగునీటి సమస్య పరిష్కారం, నగర అభివృద్ధి తన ప్రధాన లక్ష్యాలని వెల్లడి

T కూటమి నేతల మద్దతుతో మేయర్ అభ్యర్థిగా బరిలో నిలిచానని వ్యాఖ్య

T విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరఫున బరిలో ఉన్న జనసేన నేత వంగవీటి రాధా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ముంబైకి సీఎం రేవంత్ టీమ్

ఏడుల నుంచే డిండి, అచ్చంపేటకు నీళ్లు

« పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించి ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి రోజుకు 0.1 టీఎంసీల నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

« నీటిని శ్రీశైలం జలాశయం నుంచి నార్లాపూర్ జలాశయం మీదుగా ఏదుల జలాశయానికి అదనంగా ఎత్తిపోసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

« ఇందుకు అవసర మైన అదనపు పంపులు, మోటార్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.



పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించి ఏదుల రిజర్వాయర్ నుంచే డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి రోజుకు 0.1 టీఎంసీల నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నీటిని శ్రీశైలం జలాశయం నుంచి నార్లాపూర్ జలాశయం మీదుగా ఏదుల జలాశయానికి అదనంగా ఎత్తిపోసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకు అవసర మైన అదనపు పంపులు, మోటార్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. అదనంగా 0.6 టీఎంసీల నీటిని తరలించడానికి ఇప్పుడున్న కాల్వ, సొరంగం సామర్థ్యం సరిపోతుందా? సామర్థ్యం పెంచాలా? అనే అంశాలపై అధ్యయనం జరిపి డిజైన్లు సిద్ధం చేయాల న్నారు. దీంతో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు అవస రమైన 90 టీఎంసీల నీటికి ఎలాంటి నష్టం కలగకుండానే మిగతా 2లో

రాజకీయ భిక్ష పెట్టిన ప్రజలకే

సీఎం రేవంత్ రెడ్డి అన్యాయం



z ంగా అండగా నిలిచి, సీఎం కావడానికి సహకరించిన ప్రజలకే రేవంత్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు.

z జవహర్‌నగర్ డంప్‌యార్డ్ తరలింపు ఉద్యమం, పాదయాత్ర సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన.. బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టనున్న పోరాటానికి బీజేపీ శాసనసభ పక్షం (బీజేఎల్పీ), పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

రాజకీయంగా అండగా నిలిచి, సీఎం కావడానికి సహకరించిన ప్రజలకే రేవంత్‌రెడ్డి అన్యాయం చేస్తున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. జవహర్‌నగర్ డంప్‌యార్డ్ తరలింపు ఉద్యమం, పాదయాత్ర సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఆయన.. బీజేపీ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టనున్న పోరాటానికి మిగతా 2లో

కాంగ్రెస్‌ను డెమొక్రాట్లు గెలిస్తే.. ఎలా దారికి తెచ్చుకోవాలో నాకు తెలుసు: ట్రంప్ హెచ్చరిక

చట్టాలను అడ్డుకోవడానికి తన వీటో అధికారాన్ని విరివిగా ఉపయోగిస్తానని, తద్వారా వారిని చర్చలకు వచ్చేలా చేస్తానని హెచ్చరించారు. శుక్రవారం ఫ్లోరిడాలో ప్రచార ర్యాలీకి వెళ్లే ముందు వైట్‌హౌస్ సౌత్ లాన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఈ ఎన్నికల్లో రిపబ్లికన్లు తప్పక గెలుస్తారని ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. అయితే, ఒకవేళ డెమొక్రాట్లు గెలిచి రాజకీయ ప్రతిష్టంభన ఏర్పడితే ఏం జరుగుతుందన్న ప్రశ్నకు ఆయన బదులిస్తూ "నేను ప్రతిదాన్నీ వీటో చేస్తాను. అప్పుడు డెమొక్రాట్లే ఒప్పందం కోసం నా వద్దకు వస్తారు" అని అన్నారు. రాజకీయ ప్రతిష్టంభన వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతుందన్న ఆందోళనలను ఆయన కొట్టిపారేశారు"ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే, మీరు 'వీటో' చూస్తారు. అప్పుడు వాళ్లే వచ్చి పని ఎలా పూర్తి చేద్దామని అడుగుతారు. అప్పుడు మీరు ఒక ఒప్పందం చేసుకుంటారు" అని తన వ్యూహాన్ని ట్రంప్ వివరించారు. విభజిత ప్రభుత్వం ఏర్పడినా తన ప్రాధాన్యతలను ముందుకు తీసుకెళ్లగలనని ఆయన సూచించారు.మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయావకాశాలను మెరుగుపరిచేందుకు తాను ముమ్మర ప్రచారం చేస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. తన ర్యాలీలకు భారీగా జనం వస్తున్నారని, ఇది అయోవా వంటి రాష్ట్రాల్లో అభ్యర్థులకు సాయపడుతోందని పేర్కొన్నారు. తన ప్రచార పర్యటనల వల్ల రాజకీయంగా ఎదురుదెబ్బ తగులుతుందన్న వాదనలను ఆయన తోసిపుచ్చారు. నవంబర్ ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ నియంత్రణలో మార్పు వస్తే, కాంగ్రెస్‌తో ట్రంప్ ఎలా వ్యవహరించబోతున్నారనేదానికి ఈ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. చట్టసభల్లో ప్రతిష్టంభనను ఒక సమస్యగా కాకుండా, తన వీటో అధికారాన్ని ఒక శక్తివంతమైన బేరసారాల సాధనంగా ఆయన చూస్తున్నట్లు స్పష్టమవుతోంది.

చైనాకు క్లీన్ చిట్లు చాలు.. నిజాలు చెప్పండి!

ఫోజులివ్వడం మాని, వాస్తవాలతో కూడిన సమగ్ర ప్రకటన విడుదల చేయాలని ప్రధాని మోదీని నిలదీశారు. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా సైన్యం (పీఎల్‌ఏ) కవ్వింపు చర్యలు, ఆర్థికపరమైన ఆందోళనలు, దౌత్యపరమైన సమావేశాలపై ఆయన ఎక్స్ వేదికగా కేంద్ర ప్రభుత్వానికి మూడు కీలక ప్రశ్నలు సంధించారు. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా బలగాల కవ్వింపు చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఐటీబీపీ డైరెక్టర్ జనరల్ ధ్రువీకరించడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని ఖర్గే పేర్కొన్నారు. డోక్లాం, గల్వాన్ పరిణామాల తర్వాత సరిహద్దుల్లో మరో తీవ్రమైన ఘర్షణ వాతావరణం నెలకొంటోందా అని ఆయన ప్రశ్నించారు. ఆగస్టు నెలలో టాక్సింగ్ సమీపంలో చైనా చొరబాట్లు జరిగినట్లు వార్తలు వచ్చాయన్నారు. వద్ద కారప్స్ కమాండర్ స్థాయి చర్చలు జరిగిన 47 రోజుల తర్వాత కూడా, అక్కడికి కేవలం 180 కిలోమీటర్ల దూరంలోనే ఇలాంటి కవ్వింపులు కొనసాగుతుండటాన్ని తప్పుబట్టారు. సరిహద్దుల్లో భారత సైన్యానికి పెట్రోలింగ్ చేసుకునే హక్కులను కేంద్ర ప్రభుత్వం రాజీ పడిందా అని నిలదీశారు. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో విడదీయరాని భాగమని స్పష్టం చేస్తూ, ఈ విషయంలో దేశాన్ని ఎందుకు చీకట్లో ఉంచుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సరిహద్దు ఉద్రిక్తతల మధ్య చైనాతో వాణిజ్యంపై కేంద్రం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ఖర్గే ఎత్తిచూపారు. 2020--21 ఆర్థిక సంవత్సరంలో గల్వాన్ లోయలో 20 మంది భారత సైనికులు ప్రాణత్యాగం చేసిన తర్వాత కూడా చైనా దిగుమతులు ఏకంగా 102 శాతం పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో చైనాతో భారత వాణిజ్య లోటు 155 శాతం మేర పెరిగి రికార్డు స్థాయిలో 112.16 బిలియన్ డాలర్లకు చేరుకుందని వెల్లడించారు. భారతీయ ఎగుమతులను చైనా ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్వయంగా అంగీకరించిన విషయాన్ని గుర్తుచేశారు.

ఏబీవీ సలహాలు స్వీకరిస్తా.. అలాంటి పోస్టులను పట్టించుకోను

విజయవాడ నగర మేయర్ అభ్యర్థిగా ఎన్డీయే కూటమి తరపున బరిలో ఉన్న జనసేన నేత వంగవీటి రాధా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ ప్రత్యర్థి, స్వతంత్ర అభ్యర్థి అయిన ఏబీ వెంకటేశ్వరరావు సలహాలను సైతం నగరాభివృద్ధి కోసం తీసుకుంటానని ఆయన ప్రకటించారు. ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కొంతమంది సోషల్ మీడియా వేదికగా కమ్మ, కాపు సామాజికవర్గాల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి పోస్టులను తాను అస్సలు పట్టించుకోనని రాధా స్పష్టం చేశారు. ఏబీ వెంకటేశ్వరరావు కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, ఆయనతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని తెలిపారు. తాను మేయర్‌గా గెలిస్తే, ఆయన్ను కలిసి నగర అభివృద్ధిపై సలహాలు అడుగుతానని అన్నారు. "ఏబీ వెంకటేశ్వరరావు గారి దగ్గర సలహాలు తీసుకుంటాను. ఆయనకు మంచి అవగాహన, అనుభవం ఉన్నాయి" అని తెలిపారు.విజయవాడ నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం, ఇతర ప్రజా సమస్యలపై దృష్టి సారించడమే తన ప్రధాన లక్ష్యమని రాధా తెలిపారు. ఒక ఎమ్మెల్యే కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితం అవుతారని, కానీ నగరంలోని మూడు నియోజకవర్గాలతో మేయర్‌కు సంబంధాలు ఉంటాయని, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయలేదని గుర్తుచేసిన రాధా, ఇప్పుడు కూటమిలోని అన్ని పార్టీల నేతల మద్దతుతో మేయర్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని, నగరాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

రాజకీయ భిక్ష పెట్టిన ప్రజలకే సీఎం రేవంత్ రెడ్డి అన్యాయం

బీజేపీ శాసనసభా పక్షం (బీజేఎల్పీ), పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులంతా ఈ ఉద్యమంలో భాగస్వాములవుతారని స్పష్టం చేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కల్పించిన జీవించే హక్కులో భాగంగా ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే, తెలంగాణలో ప్రజలకు ఈ హక్కును కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాజ్యాంగం గురించి మాట్లాడే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న పర్యావరణ సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి రాజకీయంగా అండగా నిలిచిన ప్రజలే నేడు జవహర్‌నగర్ డంప్‌యార్డ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్యం, హక్కులను కాపాడాల్సిన బాధ్యత సీఎంకు లేదా అని నిలదీశారు.30 ఏళ్లుగా జవహర్‌నగర్ డంప్‌యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. రోజుకు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు పేరుకుపోతున్నాయని, దీనివల్ల ప్రజారోగ్యం, జీవన ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు హామీలకే పరిమితమయ్యాయని, ఇప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొనడం తో పాటు అనేక క్లిష్టమైన ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈటల రాజేందర్ పోరాడిన అనుభవం ఉందని మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్ డంప్‌యార్డ్ తరలింపు కోసం ఆయన ముందుకు రావడం ప్రజల్లో కొత్త ఆశలు కల్పిస్తోందని పేర్కొన్నారు.

పినకోట పేలుడు ఘటన.. అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశం

జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఆమె ఫోన్లో మాట్లాడి.. గాయపడినవారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ప్రమాద తీరును అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. బాధితులకు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శనివారం ఉదయం పినకోట గ్రామం వద్ద రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా అమర్చిన జిలెటిన్ స్టిక్స్ అకస్మాత్తుగా పేలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ప్రభుత్వ టీచర్ కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కాగా.. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారికి రాష్ట్ర మంత్రులు సంతాపం ప్రకటించారు. మృతులకు మంత్రులు కొల్లు రవీంద్ర, సంధ్యారాణి సంతాపం తెలిపారు. మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేలుడు ఘటనా స్థలానికి వెళ్తున్నారు.అనంతగిరి మండలం పినకోట ప్రాంతంలో పేలుడు ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. పినకోట ప్రాంతంలో పేలుడు ఘటనపై ఆరా తీశారు. అల్లూరి జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. పేలుడు ఘటన జరగడం అత్యంత బాధాకరమని హోం మంత్రి అన్నారు. పేలుడు ఘటనలో మృతి చెందిన వారి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలిలో బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు.

ఏపీ వైపు దూసుకొస్తున్న తుపాను.. మూడు రోజులు భారీ వర్షాలు

మారుతుందని అంచనా వేస్తున్నారు. ఎల్లుండి ఉదయానికి బంగాళాఖాతంలో ఇది తుపానుగా బలపడే సూచనలు ఉన్నాయి.తుపానుగా మారిన తర్వాత కూడా పశ్చిమ వాయవ్య దిశగానే కదులుతూ మరింత బలపడే అవకాశం ఉంది. ఈనెల 28వ తేదీ ఉదయం నాటికి ఇది ఏపీ తీరానికి దగ్గరగా చేరుకునే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ప్రభావంతో రానున్న మూడ్రోజుల్లో కోస్తాంధ్ర తీరంలో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవడంతో పాటు.. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లకూడదని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసింది.తూర్పుమధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన సుస్పష్టమైన అల్పపీడనం అదే ప్రాంతంలో రాత్రిలోపు వాయుగుండంగా, రేపు తీవ్రవాయుగుండంగా బలపడే అవకాశం సోమవారం ఉదయానికి పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తుపానుగా మారే అవకాశం : ప్రఖర్ జైన్ , ఎండీ, విపత్తుల సంస్థ. బుధవారం ఉదయానికి కోస్తాంధ్ర తీరానికి చేరే అవకాశం దీని ప్రభావంతో సోమవారం నుంచి విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం మంగళ,బుధవారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం : ప్రఖర్ జైన్ , ఎండీ, విపత్తుల సంస్థ. తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయి మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి సోషల్ మీడియా వదంతులు నమ్మవద్దు, వాటిని వ్యాప్తి చేయవద్దువిపత్తుల సంస్థ, ఆర్టీజీఎస్ అధికారిక హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలి

అత్యవసర సహాయం, తుపాను వివరాల కోసం ఎస్డీఎంఏ టోల్ ఫ్రీ నంబర్లు

112 , 1070, 18004250101 సంప్రదించాలి : ప్రఖర్ జైన్ , ఎండీ, విపత్తుల సంస్థ.

ముంబైకి సీఎం రేవంత్ టీమ్

ఏదుల నుంచి డిండి, అచ్చంపేట ప్రాజెక్టులకు నీటిని అందించేలా పనులు చేపట్టాలని ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం శుక్రవారం నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. డిండికి నీటిని నార్లాపూర్ నుంచి తీసుకోవాలా? ఏదుల నుంచా? అనే అంశంపై మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల ప్రజాప్రతిని ధుల అభ్యంతరాలు, విజ్ఞప్తులపై సమావేశంలో చర్చ జరిగింది. నార్లాపూర్ నుంచి తరలించడానికి ఎంత ఖర్చవుతుంది ? ఏదుల నుంచి తీసుకుంటే ఎంత అవుతుంది? అనే అంశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనుకూలతలు, ప్రతికూలతలన్నింటినీ వివరించారు. మధ్యేమార్గంగా పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు నీటి అవసరాలకు ధోకా లేకుండా డిండి, అచ్చంపేట ఎత్తిపోతలకు నీటిని తరలించడానికి అదనపు నీటిని తెచ్చుకునే పనులు చేపట్టాలని సీఎం చేసిన సూచనకు మంత్రులు మద్దతు తెలపడంతో ఈ వివాదానికి తెరపడినట్టు అయింది. తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో త్వరలో జరిగే చర్చలకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నెల 23 తర్వాత చర్చలకు ఆహ్వానిస్తానని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఇటీవలే సూచనప్రాయంగా తెలియజేశారని వెల్లడించారు. ఇప్పటికే కేంద్ర జల సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన రెండు రాష్ట్రాల అధికారుల సమావేశంలో జరిగిన వివరా లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, సీడబ్ల్యూసీ కోరిన సమాచా రాన్ని అందజేయాలని సీఎం ఆదేశించారు.అటవీ, గిరిజన ప్రాంతం, అత్యంత వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మిస్తున్నామని సీఎం వివరించారు. అదే లక్ష్యాన్ని సాధించే సంకల్పంతో మహారాష్ట్ర ప్రభుత్వంతో సానుకూల చర్చలు, సంప్రదింపులు జరగా లని సీఎం తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. బరాజ్ ఎత్తుపై స్పష్టత వచ్చాక.. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లి వరకు నీటిని తెచ్చే ప్రాజెక్టు రూట్ డిజైన్లు, భూసేకరణపై దృష్టి సారించాలని ఆదేశించారు. గతంలోనే 148 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించిందని, అంత తక్కువ ఎత్తుతో నిర్మిస్తే ఆశించినంత నీటిని తెచ్చుకోలేమని సీఎం అన్నారు. అందుకే 152 మీటర్ల ఎత్తుతో బరాజ్ నిర్మా ణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు అవసర మైన సాంకేతిక నివేదికలు, నీటి లభ్యత, ముంపు విస్తీర్ణం, ఇతర అంశాలకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధంగా ఉంచాలన్నారు.రాష్ట్రంలో సాగునీటి పారుదల రంగానికి కొత్త ఊపిరి పోసేందుకు తెలంగాణ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో పాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల బృందం వచ్చే సోమవారం(26-10-2026) ముంబై వెళ్లనుంది. మహారాష్ట్ర ప్రభుత్వంతో అంతర్రాష్ట్ర సాగునీటి వివాదాలు, బ్యారేజీల నిర్మాణంపై ఈ పర్యటనలో కీలక చర్చలు జరగనున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 2 లక్షల ఎకరాలకు నీరందించే లక్ష్యంతో ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తున బ్యారేజీ నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దీనికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించడమే ప్రధాన అజెండాగా ముంబై పర్యటన సాగనుంది.152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తే మహారాష్ట్ర సరిహద్దుల్లో కలిగే ముంపు ప్రభావం, లభ్యమయ్యే నీటి పరిమాణంపై ఇప్పటికే సాంకేతిక నివేదికలను సిద్ధం చేశారు. ఒకవేళ బ్యారేజీ ఎత్తును 150 మీటర్లుగా నిర్ణయిస్తే, అక్కడి నుంచి ఎల్లంపల్లి రిజర్వాయర్ వరకు ఎంత పరిమాణంలో నీటిని తరలించవచ్చనే సాంకేతిక వివరాలు, లెక్కలపై సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారుల నుంచి పూర్తి సమాచారాన్ని సేకరించి అవగాహనకు వచ్చారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో జరగనున్న ఈ కీలక భేటీ సఫలమైతే.. ఉత్తర తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు కొత్త ఉత్సాహం లభించడంతో పాటు వేలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి రానుంది.ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు.

నీ తండ్రి ఇచ్చిన ఆస్తిని చెల్లెలికి ఎందుకివ్వవు'..

ఈ మేరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై 'అదే హింస.. అవే అబద్ధాలు.. అవే అరాచకాలు..' పేరుతో ఓ బుక్‌లెట్ ను, సంబంధిత వీడియోలను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో నక్సల్స్, రాయలసీమలో ఫ్యాక్షన్ గొడవలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, గత ప్రభుత్వ హయాంలో ఒక రాజకీయ పార్టీయే శాంతిభద్రతలకు అతిపెద్ద సమస్యగా మారిందని విమర్శించారు.వైసీపీ హయాంలో ఫ్యాక్షనిజంతో ప్రజలు భయపడితే, 2019 తర్వాత వైసీపీ పాలనలో ఎన్నికలను అపహాస్యం చేసి, పాలనను పూర్తిగా విధ్వంసం చేశారని ఆరోపించారు. స్వయానా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన ప్రాణాలకు భయం ఉందని ఫిర్యాదు చేసే దుస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వ అరాచకాలకు, విధ్వంసకర పాలనకు విసిగిపోయిన ప్రజలు 2024 ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం రికార్డు స్థాయిలో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్లను సాధించిందని, ఇది ప్రజలు మాపై పెట్టుకున్న అపారమైన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అధికారంలోకి వచ్చిన రోజు నుంచే పనిలో నిమగ్నమయ్యామని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు అంశాలపై ప్రధానంగా దృష్టి సారించిందని ముఖ్యమంత్రి వివరించారు. గత పాలనలో దెబ్బతిన్న 'బ్రాండ్ ఏపీ'ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఏపీ బ్రాండ్ ఇమేజ్‌తోనే రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని గుర్తుచేశారు. పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇవ్వడం ద్వారానే ఉపాధి కల్పన సాధ్యమవుతుందని, కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, అవి ఉత్పత్తి దశకు వెళ్లేంత వరకూ ఫాలో అప్ చేసే పటిష్టమైన విధానాన్ని అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీకి మళ్లీ పెట్టుబడులు వస్తున్న విషయాన్ని పొరుగు రాష్ట్రాలతో పాటు యావత్ దేశం గుర్తిస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. 'నోరు ఉంది.. వేసుకోవడానికి పేపర్ ఉంది.. అందుకని వాగితే సరిపోతుంది. నువ్వు తప్పు చేయకపోతే 500 సార్లు వాయిదాలు ఎందుకు అడిగావు. మీ తండ్రి ఇచ్చిన ఆస్తిని నీ చెల్లెలికి ఎందుకు ఇవ్వవు? చివరికి ఆస్తి కోసం తల్లిని కోర్టుకు ఈడ్చావు.. నీ గురించి ఎవరికి తెలియదు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.జగన్ తండ్రి బెంగళూరులో యలహంక ప్యాలెస్‌లో ఇద్దరికీ(అన్నాచెల్లెలు) ఇల్లు కట్టించారని, చివరకు మేనకోడలి పెళ్లి కూడా ఆపే కంస మామగా మారారంటూ సీఎం విరుచుకుపడ్డారు. అదేమిటని ప్రశ్నిస్తే ఆయనకు భద్రత సమస్య అని నంగనాచి కబుర్లు చెబుతున్నారని ఫైర్ అయ్యారు. 'అతను ఎటువంటి మనస్తత్వం ఉన్న వ్యక్తి అని చెప్పేందుకే ఇవన్నీ చెబుతున్నాను. లేని పక్షంలో వాళ్ల కుటుంబం గురించి నాకు చెప్పాల్సిన అవసరం లేదు. జగన్ ఒక విద్యార్థిగా వివాదాస్పద చరిత్ర ఉంది. కొడుకుగా అతని పరిస్థితి ఏంటో రోశయ్య చెప్పారు. అతని అరాచకాలు భరించలేక బెంగుళూరు పంపారని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో రోశయ్య చెప్పారు' అని గుర్తుచేశారు. అన్నగా అతను బాబాయ్‌ను చంపేయించి చెల్లెలు సునీతను మనోవేదనకు గురిచేశారని అన్నారు. సొంత మేనకోడలి పెళ్లికి ఇల్లు ఇవ్వకుండా అన్నగా కూడా అతను ఫెయిల్ అయ్యారని విమర్శించారు. చివరకు ముఖ్యమంత్రిగా విఫలమయ్యారని.. ఇప్పుడు ఒక పార్టీ నేతగా కూడా అరాచకాలు చేస్తూ ఫెయిల్ అయ్యారంటూ సీఎం చంద్రబాబు విమర్శించారు.ప్రభుత్వ పనితీరుపైనే ప్రజలు తీర్పు ఆధారపడి ఉంటుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రౌడీయిజం, నేరాలు చేసే వారిని ఎవరు హర్షించరన్నారు. పదేళ్లుగా రాష్ట్రంలో శాంతిభద్రతలు అవజ్ శ్రీవజవశ్రీకు వెళ్లాయని తెలిపారు. 'ఉమ్మడి రాష్ట్రంలో నక్సలిజాన్ని నేను కంట్రోల్ చేశా.. నా లైఫ్‌ను కూడా రిస్క్ పెట్టి మరీ చేశాను' అని వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లో నెల రోజుల పాటు కర్ఫ్యూ ఉందని.. అప్పట్లో తాను సీఎంగా ఉన్నప్పుడు పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. అప్పటి నుంచి హైదరాబాద్ ప్రశాంతంగా ఉందని చెప్పుకొచ్చారు.ఎప్పటికప్పుడు కొత్త సమస్యలు వస్తే అధిగమించి వెళ్లామని ముఖ్యమంత్రి అన్నారు. 2019 నుంచి 2024 వరకు ఏపీలో అరాచకం రాజ్యమేలిందని సీఎం విమర్శించారు. ఎన్ని రకాల అరాచకాలు చేయాలో అన్నీ చేశారన్నారు. తనకు కూడా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఇటువంటి అరాచకాల వల్లే 2024లో ప్రజలు తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. చివరకు గొడ్డలి పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా 11 సీట్లు ఇచ్చి పక్కన కూర్చోపెట్టారని తెలిపారు. ఏపీని పునర్నిర్మాణం చేశామని.. బ్రాండ్ ఇమేజ్ పెంచామని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు ఏర్పాటు చేశామన్నారు. రాయలసీమ రైజింగ్, ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వంటి అంశాలతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 96 కేంద్ర పథకాలకు వచ్చిన నిధులను మళ్లించారని.. తాము వచ్చాక వాటిని సరిదిద్దామని వెల్లడించారు. స్థానిక ఎన్నికలు పెట్టకపోతే కేంద్రం 16వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చే నిధులు రావన్నారు. అవి రాకపోతే స్థానిక సంస్థల్లో అభివృద్ధి జరగదని వివరించారు.స్థానిక ఎన్నికలు ఆపాలని 59 పిటిషన్లు వేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు రిజర్వేషన్లను అమలుచేశామన్నారు. ఎక్కడ బీసీలు ఉంటే అక్కడ బీసీలకు సీట్లు ఇచ్చామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తున్నామని.. కరవును సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు.

పీసుమామిడి పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి.. సమగ్ర విచారణకు డిమాండ్

తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో ఒక బొలెరో, ఒక టిప్పర్ వాహనాలు పూర్తిగా కాలిపోయాయి.పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... రోడ్డు విస్తరణ పనుల కోసం రాళ్లను పగలగొట్టేందుకు బొలెరో వాహనంలో జిలెటిన్ స్టిక్స్ ఉంచారు. సమీపంలో ఉన్న టిప్పర్‌కు డీజిల్ నింపుతుండగా ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. ఈ మంటలు వేగంగా వ్యాపించి జిలెటిన్ స్టిక్స్ ఉన్న వాహనానికి అంటుకోవడంతో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో విశాఖపట్నం నుంచి మద్దిరేబు ఎంపీపీ పాఠశాలకు వెళుతున్న ఉపాధ్యాయురాలు సునీతతో పాటు కార్మికులు మణి, నారాయణరావు, పవన్ కుమార్ మరికొందరు ప్రాణాలు కోల్పోయారు.దుర్ఘటనపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. ఈ దుర్ఘటనలో కార్మికులతో పాటు ప్రభుత్వ టీచర్ సునీత కూడా మృతి చెందడం అత్యంత బాధాకరం. ఉపాధి కోసం వచ్చిన కార్మికులు, విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయురాలు ఇలా ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలి. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక పరిహారం అందించాలి" అని డిమాండ్ చేశారు.ప్రమాదంపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత కూడా స్పందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పీసీమామిడి గ్రామంలో జరిగిన పేలుడు ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఆరుగురు కార్మికులతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సునీత మృతి చెందడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం వచ్చిన కార్మికులు, విధి నిర్వహణలో ఉన్న ఉపాధ్యాయురాలు ఇలా ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందన్నారు.మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన శ్రీ వైయస్ జగన్, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక పరిహారం అందించి అన్ని విధాలుగా అండగా నిలవాలని కోరారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ధ్వంసమైన రోడ్డుకు అయిన ఖర్చును వారి నుంచే వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా వారం రోజుల క్రితమే రూ.4.75 కోట్ల వ్యయంతో ఈ గ్రావెల్ రోడ్డును నిర్మించారు. అయితే, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి, వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సహాయంతో ట్రాక్టర్‌తో రోడ్డును దున్ని సుమారు 100 మీటర్ల మేర ధ్వంసం చేశారు. గ్రామస్థులు అందించిన సమాచారంతో అధికారులు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.సోమవారం ఈ విషయంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు.

మీది బయటి రాష్ట్రాల బౌన్సర్ల బలం... మాది కోట్లాది ప్రజల విశ్వాస బలం

ఈ నేపథ్యంలోనే కోర్టుల్లో వరుస పిటిషన్లు వేస్తున్నారని ఆయన వ్యాఖ్యలు చూస్తుంటే స్పష్టమవుతోందన్నారు. రాష్ట్రాన్ని రావణకాష్టంలా చేస్తోంది వైసీపీ రౌడీమూక అని విమర్శించారు .ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన వైసీపీ ఎన్నికలను ఎదుర్కొనేందుకు వెనకాడు తోందన్నారు. ప్రజాక్షేత్రంలో ఎదురయ్యే పరాజయాన్ని న్యాయస్థానాల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని శుక్రవారం మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవస్థలను విధ్వంసం చేసి నాడు ఏకగ్రీవాలను కీర్తించిన జగన్ మోహన్ రెడ్డి నేడు ఏకగ్రీవాలపై నీతులు చెబుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుందని మంత్రి దుర్గేష్ మండిపడ్డారు.2021లో వైసీపీ హయాంలో ఎన్నికలు జరిగితే అడ్డగోలు బెదిరింపులతో ఏకగ్రీవాలు చేసిన మాట నిజం కాదా అని నిలదీశారు. గతంలో ఎన్నికలను అప్రజాస్వామికం చేసింది వైసీపీ ప్రభుత్వమని ఆరోపించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా చేపడుతోందని, కావాలనే బయటి రాష్ట్రాల నుండి రౌడీలను, బౌన్సర్లను రప్పించి చిచ్చు పెట్టాలని వైసీపీ చూస్తోందని ఈ క్రమంలోనే దాడులకు తెగబడుతోందని మండిపడ్డారు. సాధారణ ఎన్నికల్లో మాదిరి దారుణంగా ఓడిపోతామనే భయం జగన్ కు పట్టుకుందన్నారు. రెండున్నరేళ్ల కూటమి సుపరిపాలనపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని, నూటికి నూరు శాతం స్ట్రైక్ రేటు సాధిస్తామనే నమ్మకం తమకు ఉందన్నారు. టీడీపీ కంటే వైసీపీనే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేసిందన్నారు. మేము నిజంగా అడ్డుకొని ఉంటే ఈ స్థాయిలో నామినేషన్లు వచ్చేవా అని ప్రశ్నించారు. నామినేషన్లు, ఏకగ్రీవాలపై ఒక్కొక్కటిగా వైసీపీ కుట్రలు బట్టబయలవుతున్నాయన్నారు.ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరగాలన్నదే కూటమి ఉద్దేశమని కావాలనే వైసీపీ అల్లర్లను, హింసను ప్రోత్సహిస్తోందని అన్నారు. దొంగలు, దోపిడీదారులు రాజ్యమేలితే ఎలా ఉంటుందో వైసీపీ హయాంలో చూశారు కాబట్టే ప్రజలు ఆ పార్టీని 11కు పరిమితం చేసి కనీసం ప్రతిపక్ష హోదాకు కూడా అనర్హులు కాదని తేల్చారని విమర్శించారు. అయినా కూడా వైసీపీ తన వైఖరిని మార్చుకోకుండా దివాళాకోరుతనంగా వ్యవహరిస్తోందన్నారు.విధ్వంసానికి పితామహుడు జగన్ మోహన్ రెడ్డి కాబట్టే ప్రజావేదిక కూల్చివేతతో పాలన ప్రారంభించి పాతాళానికి వెళ్లారన్నారు. రాష్ట్రానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టుల విషయంలో, యువత ఉద్యోగాల విషయంలోనూ రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన జగన్ మోహన్ రెడ్డి వారి రాజకీయ ప్రయోజాలకు అనుకూలంగా వ్యవహరించడం వల్లే రాష్ట్రం వెనక్కి వెళ్లేందుకు కారణం అయిందన్నారు.ప్రజలకు మంచి చేశాం కాబట్టే కూటమిని ఆశీర్వదించమని నేరుగా ప్రజల్లోకి వెళ్లి అడుగుతున్నామన్నారు. వైసీపీలా విధ్వంసం చేయాలనుకుంటే అన్నీ ఏకగ్రీవాలు అయ్యేవని, కానీ తాము ప్రజాస్వామ్యయుత ఎన్నికలకు వెళ్తున్నామన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తూనే ప్రచారం నిర్వహిస్తూ ఎన్నికల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళు తున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. కోర్టులకు వెళ్లి ఎన్నికలను అడ్డుకొని స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను అడ్డుకొని రాష్ట్రాన్ని వెనక్కి వెళ్లేలా చేస్తోంది జగన్ మోహన్ రెడ్డి అని, ప్రజా జీవితాలను, భవిష్యత్ ను వైసీపీ నాశనం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుంగనూరు, రాయచోటి, తంబళ్లపల్లె, తిరుపతి, కనిగిరి, అనంతపురం, ధర్మవరం తదితర ప్రాంతాల్లో అరాచకం, విధ్వంసం చేసిన వైసీపీ గుర్తింపును రాష్ట్ర ఎన్నికల సంఘం రద్దుచేయాలని మంత్రి దుర్గేష్ కోరారు. బాధ్యులైన వైసీపీ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఆ పరీక్షను వాయిదా వేయాలి.. సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ

తెలంగాణ ఇంజినీరింగ్ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయొద్దని సూచించారు. నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షను వెంటనే వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. గాజా జీజు, టీజీపీఎస్సీ ఏఈఈ పరీక్షలు ఒకే తేదీలో ఉండటంతో వేలాది మంది తెలంగాణ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో పరీక్ష రాసే అభ్యర్థులు వెంటనే తెలంగాణకు తిరిగివచ్చి ఏఈఈ పరీక్ష రాయడం ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు.ఏళ్ల తరబడి కష్టపడి సిద్ధమైన రెండు పోటీ పరీక్షల్లో నిరుద్యోగ యువత ఒకదాన్ని వదులుకోవాల్సిన పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. పరీక్షల తేదీలు మార్చాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా టీజీపీఎస్సీ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. పరీక్షల తేదీలను పున: పరిశీలించాలని అక్టోబర్ 14వ తేదీనే టీజీపీఎస్సీకి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లేఖ రాశారని ప్రస్తావించారు. నిరుద్యోగ యువత రెండు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరారు.ఒడిశా, బిహార్ వంటి రాష్ట్రాల్లో పరీక్షల తేదీలు మార్చినప్పుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదు? అని హరీశ్‌రావు నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్.. భేషజాలకు పోయి నిరుద్యోగ యువత భవిష్యత్తును బలి చేయొద్దని హితవు పలికారు. తక్షణమే జోక్యం చేసుకొని నవంబర్ 6వ తేదీన జరగనున్న టీజీపీఎస్సీ ఏఈఈ (సివిల్) పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఎలాంటి గందరగోళం జరగకుండా ప్రభుత్వం, టీజీపీఎస్సీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని హరీశ్‌రావు సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారిందని, రైతులపై జరుగుతున్న అణచివేత చర్యలు తీవ్రంగా ఖండించదగ్గవని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా (ఎక్స్) కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తూ ట్వీట్ చేశారు. భూ సమస్యలు లేదా ఇతర ఇబ్బట్లపై అధికారులను ఆశ్రయిస్తున్న రైతుల పట్ల ప్రభుత్వ తీరు అత్యంత అమానుషంగా ఉందని హరీష్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న ఓ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన రైతును చూసి "నువ్వు ఇంకా సచ్చిపోలేదా?" అంటూ కనీస మానవత్వం లేకుండా అవమానించడం అధికారుల అహంకారానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.అంతేకాకుండా, నేడు పొలాలకు సరిగ్గా కరెంట్ ఇవ్వడం లేదంటూ ప్రశ్నించిన ఓ రైతుపై ఎస్సై తన ప్రతాపం చూపించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. విద్యుత్ గురించి అడిగిన పాపానికి అన్నదాత ముఖంపై లాఠీలతో దాడి చేయడం దుర్మార్గమన్నారు. రైతన్నకు అండగా ఉండాల్సిన పోలీసులే ఇలా దాడులకు పాల్పడటం దారుణమని మండిపడ్డారు.

పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: బంగారి అశోక్





బదంగ్పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏల సమావేశం: బదంగ్పేట్, అక్టోబర్ 24 (విజన్ పక్షం) మహబూబ్‌నగర్ -- రంగారెడ్డి -- హైదరాబాద్ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బదంగ్పేట్ 61వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఎల్ఏ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు, డివిజన్ అధ్యక్షుడు బంగారి అశోక్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బంగారి అశోక్ మరియు పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ... డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో, ప్రతి ఇంటికీ వెళ్లి పట్టభద్రుల ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను నాయకులు, బీఎల్ఏలు తీసుకోవాలని సూచించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ శ్రమించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ము ముందుకు సాగుతూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బంగారు బాబు, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్ల శ్రీనివాస్, గట్టు బాలకృష్ణ, సుదర్శన్ రెడ్డి (బాబు), విజయ్, యాతం కుమార్, వరుణ్ రెడ్డి, నాయనా చారి, లక్ష్మి శెట్టి మనోహర్, మహిళా నాయకురాలు అమృతా నాయుడు, సాయి, రఘువీర్ ప్రసాద్, శివకుమార్, భాను ప్రసాద్, జంపయ్య, శ్రీకాంత్, జావేద్, శ్రీను తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: బోయపల్లి గోవర్ధన్ రెడ్డి

బదంగ్పేట్, అక్టోబర్ 24 విజన్ పక్షం): మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని నాదర్గుల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేఎల్ఆర్ ఆదేశాల మేరకు నాదర్గుల్ డివిజన్ (57) పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో, ప్రతి ఇంటికీ వెళ్లి పట్టభద్రుల ఓటరు నమోదుపై విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులకు, బీఎల్ఏలకు సూచించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి, ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఓటరు నమోదు ప్రక్రియను దిగ్విజయం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పుట్టగల జగన్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, ఏఐసీసీ విచార్ విభాగ్‌కు కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, సీనియర్



నాయకులు పుట్టగల భాస్కర్, బోయపల్లి వెంక రెడ్డి, రామిడి కృష్ణారెడ్డి, మల్గారి శ్రీధర్ రెడ్డి, నవారి ప్రభాకర్ రెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, కె. రాజు యాదవ్, నాగరాజు, యాతం సాయి, వెంకటేష్ గౌడ్, మహేందర్, జనార్దన్, శ్రీనివాస్ యాదవ్, రామిడి దిలీప్ రెడ్డి, నవీన్ రెడ్డి, వంశీ రెడ్డి, శివ, మ్రి చంద్రకాంత్ రెడ్డి, సంతోష, బోండాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

చెరుకూరు రైతు వేదిక వద్ద ఆకతాయిల అల్లరి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన వైనం



గుమ్మం ముందు మందు బాటిళ్లు, ధ్వంసమైన బాత్రూమ్ డోర్లు.. రాత్రి వేళల్లో అటువైపు వెళ్లాలంటేనే మహిళల భయం! పర్యవేక్షణ లోపమే కారణమంటున్న గ్రామస్తులు.. స్పందించాలని అధికారులకు విజ్ఞప్తి





వాజేడు, అక్టోబర్ 24 విజన్ పక్షం): ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, అన్నదాతలను అన్ని విధాలా ఆదుకోవడానికి కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన "రైతు వేదికలు" ప్రస్తుతం కొందరి ఆకతాయిల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి. చెరుకూరు రైతు వేదిక వద్ద రాత్రి వేళల్లో ఇదే తంతు కొనసాగుతుండటంతో స్థానికులు, రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని రైతు వేదిక పరిసర ప్రాంతాల్లో రాత్రి సమయాల్లో రక్షణ మరియు పర్యవేక్షణ కరువవడంతో, ఆకతాయిలు అక్కడ అడ్డా వేస్తున్నారు. ఉదయం నిద్ర లేచి చూసేసరికి రైతు వేదిక గుమ్మం ముందే కాళీ మందు బాటిళ్లు, బీరు సీసాలు, పగలగొట్టిన సీసా ముక్కలు, తిని వదిలేసిన వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. పరిస్థితి ఎంత దారుణంగా తయారైందంటే, రాత్రి వేళల్లో ఆ మార్గంలో ఎవరైనా మహిళలు, ఆడవాళ్లు వెళ్లాలంటేనే భయపడే వాతావరణం నెలకొంది.


ఏఈఓ హరీష్ (చెరుకూరు క్లస్టర్):


ఈ సమస్యపై మెట్రో ఈవినింగ్ ఏఈఓ హరీష్‌ను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "రోజు పరిస్థితి ఇలాగే ఉంటోంది. పండగలు వస్తే చాలు తెల్లారి మేము వచ్చి చూసేసరికి గుమ్మం ముందు బీర్ కాటన్లు, మందు సీసాలు దర్శనమిస్తున్నాయి. వీళ్ళు మద్యం సేవించి వెళ్లడమే కాకుండా, రైతు వేదికలోని బాత్రూమ్ డోర్లను కూడా ధ్వంసం చేశారు. రోజు ఈ చెత్తను చూడలేక మేమే స్వయంగా గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి శుభ్రం చేయిస్తున్నాము. చెరుకూరు రైతు వేదికకు సంబంధించి అధికారుల పర్యవేక్షణ అత్యవసరం" అని ఆయన తెలిపారు.

అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్:

అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మరియు స్థానిక పోలీసులు స్పందించి, రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని కోరుతున్నారు. రైతు వేదికల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.


కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ (ఐపీఎస్)





రేగొండ,అక్టోబర్ 24 విజన్ పక్షం): వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్(ఐపీఎస్) శనివారం కొత్తపల్లి గోరి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్, నిర్వహణ, పరిశుభ్రత, రికార్డులు, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణను ఎస్పీ సిరిశెట్టి పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ ఉల్లంఘనల నియంత్రణతో పాటు రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా జజుుూ 2.0, ఈ-సాక్ష్య, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బంది అవగాహన

వాజేడు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



వాజేడు అక్టోబర్ 24 విజన్ పక్షం): తెలంగాణ ప్రెస్ క్లబ్ వాజేడు మీడియా ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 'నాడు నేడు' తెలుగు దినపత్రిక సంపాదకులు తిప్పనపల్లి రాజు ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమంతో పాటు వారి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

నూతన కార్యవర్గ వివరాలు:

అధ్యక్షుడు: తిప్పనపల్లి రాజు (నాడు నేడు)

ఉపాధ్యక్షుడు: ఎస్.కే. షబ్బీర్ పాషా (సూర్య)

ప్రధాన కార్యదర్శి: ధనశెట్టి నాగబాబు (తెలంగాణ కేసరి)

కార్యదర్శి: సిద్దబోయిన సర్వేశ్వరరావు (స్వాతంత్ర టీవీ)

కోశాధికారి: నూకల రమేష్ (మెట్రో న్యూస్)

కార్యవర్గ సభ్యులు:

కే. రత్న శంకర్, సత్యనారాయణ, రాము, తాడూరి కిషోర్, ఎస్. జీవన్, కుమారస్వామి, నరసింహ చారి, రాకేష్, కవి రాజు, సుంకర్ రవి కిరణ్.

ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రభుత్వానికి-ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రెస్ క్లబ్‌ను మరింత బలోపేతం చేయాలని నూతన కార్యవర్గానికి పలువురు పాత్రికేయులు శుభాకాంక్షలు తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు

నవంబర్ 6 చివరి గడువు

ఫారం--18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి

చేవెళ్ల, అక్టోబర్ 24 (విజన్ పక్షం): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) కె. పార్థసింహారెడ్డి కోరారు. ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి తేదీ అని వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు ఫారం--18 ద్వారా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుతో పాటు అవసరమైన విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారు తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి (జజుూ ఎశ్రీఖఅశ్రుఱు) అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నారు. దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాల వివరాల కోసం సంబంధిత మున్సిపల్ లేదా తహసీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్నారు. 2023 అక్టోబర్ 31 నాటికి కనీసం మూడేళ్ల క్రితం డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతలో ఉత్తీర్ణులైన వారు, ఎన్నికల నిబంధనల ప్రకారం ఇతర అర్హతలు కలిగిన వారు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన పట్టభద్రులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా గడువులోగా దరఖాస్తు చేసుకొని, ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ పార్థసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు చేయాలి




మరిపెడ, అక్టోబర్ 24 విజన్ పక్షం): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం మరిపెడ మండలం విస్తృత స్థాయి సమావేశం తాడూరు వీరేంకులు అధ్యక్షులు జరిగింది సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పత్తి కింటాకు 12000 ఇవ్వాలని 24 గంటల నాణ్యమైన విద్యుత్తు అందించాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు వితంతు వికలాంగుల ఒంటరి మహిళల గీతా నేత పెన్షన్ మంజూరు చేయాలని, తానంచర్ల ఆయకట్టు రిపేర్ పనులు వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.గ్రామాల్లో అంతర్గత రహదారులు సైడ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుపరచాలని ప్రభుత్వ పాఠశాలలో బిల్డింగు పహారి గోడలు,మంచినీరు, టాయిలెట్స,కంప్యూటర్ ల్యాబ్స్,కాళీ పోస్టులు భర్తీ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని అంబేద్కర్ అభయ హస్తం కింద దళిత గిరిజన యువకులకు 12 లక్షలు ఇవ్వాలని జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మండల నాయకులు బాణాల రాజన్న,జిన్న లచ్చన్న,తాడూరు వీరేంకులు,నందిపాటి వెంకన్న,జింక ఎర్ర ఎంకన్న, షేక్ షరీఫ్,నలబోలు లక్ష్మారెడ్డి,చేనబోయిన వెంకన్న,భూక్య చంద్రు నాయక్,పోలెపాక గణేష్ లాలయ్య ఆ పటాన్ ఇమామ్ సాబ్ బాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి



బచ్చన్నపేట, అక్టోబర్ 24 విజన్ పక్షం): గ్రామ పంచాయతీల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, పీఆర్సీలో గుర్తింపు కల్పించాలని కోరుతూ శనివారం బచ్చన్నపేట ఎంపీడీవో లావణ్య, ఎంపీవో కృష్ణకుమారికి పంచాయతీ ఉద్యోగుల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్, కాళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనాలతో గ్రామాల అభివృద్ధి, పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులకు తగిన గుర్తింపు ఇవ్వాలన్నారు. కనీస వేతనం నెలకు రూ.30 వేలు చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఉద్యోగుల అక్రమ తొలగింపులను అరికట్టి, పంచాయతీ పోర్టల్‌లో నమోదు కాని సిబ్బందిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రతి నెలా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 26న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్ని గ్రామాల పంచాయతీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్లు కొండ లలిత, శ్యామల, శ్రీనివాస్, ముక్క నాగయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్, సురేశ్, బాబుగౌడ్, రాజు, రాజిరెడ్డి, శ్రీనివాస్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన మాట తప్పని మరిమిట్ట సర్పంచ్ పున్నం చందర్



గూడూరు అక్టోబర్ 24 విజన్ పక్షం): గూడూరు మండలంలో మర్రిమిట్ట గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ఆడపిల్ల పుడితే ఆ బిడ్డకు 5000 రూపాయలు ఇస్తానన్న మాట ను నిలబెట్టుకున్న మర్రిమిట్ట సర్పంచ్ పున్నం చందర్ సర్పంచిగా ఎన్నికైన కొద్ది రోజులకే గ్రామ పంచాయతీ పరిధిలో ఒక కుటుంబంలో ఆడపిల్ల పుడితే ఆ అమ్మాయికి 5000 రూపాయలను ఇచ్చి తన యొక్క మంచితనాన్ని గ్రామస్తులకు నిరూపించారు. బంధాలగడ్డ తండాలో గణేష్ భానుప్రియ దంపతులకు ఆడపిల్ల జన్మించగా శనివారం రోజున గణేష్ భానుప్రియ దంపతులకు 5000 రూపాయలను ఇచ్చి పాపకు సరైన ఆహారం అందేలా చూడాలని ఆడపిల్ల అంటే ఇంటికి మహాలక్ష్మి లాంటిదని ఒకప్పుడు ఆడపిల్ల పుడితే ఆ కుటుంబ సభ్యులు బాధతో ఇబ్బంది పడేవారని ఇప్పుడున్న పరిస్థితులలో ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అని భావిస్తున్నారని ఆయన అన్నారు నా యొక్క ఐదేళ్ల కాలంలో ఏ కుటుంబంలో అయినా ఆడపిల్ల పుడితే ముందు ముందు ఇలాగే వారి కుటుంబానికి ఇస్తానని ఆయన అన్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న సర్పంచ్ పున్నమి చంద్రుని తండావాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాంకుడోత్ రవి, వార్డు సభ్యులు రాకేష్, జగన్, హుస్సేన్, బాలు, మల్సూర్, వీరు, నరేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

ఐఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్ త్వరలోనే



ఆపిల్ నుంచి మడతబెట్టేఫోన్ వచ్చేస్తోంది

మార్కెట్‌లో ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నది. ముఖ్యంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో మొబైల్ కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు శామ్‌సంగ్, వన్‌ప్లస్ తదితర కంపెనీలు ఫోల్డబుల్ మొబైల్స్‌ని పరిచయం చేశాయి. ఆపిల్ మాత్రం ఫోల్డబుల్‌పై దృష్టి మాత్రం సారించలేదు. ప్రస్తుతం కంపెనీ ఫోల్డబుల్ మోడల్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. అయితే, కంపెనీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఆపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని 2026 నాటికి లాంచ్ చేయనున్నదని ఓ నివేదిక తెలిపింది. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ గత కొద్దిరోజులుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో శాంసంగ్, హువావే, మోటరోలా తదితర ప్రధాన కంపెనీలు ముందున్నాయి. శామ్‌సంగ్ జెడ్-సిరీస్‌తో మార్కెట్‌లో ముందంజలో ఉన్నది. ప్రతి కొత్త వెర్షన్‌తో డిజైన్‌తో పాటు క్వాలిటీని సైతం మెరుగుపరుస్తూ వస్తున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేస్తుందన్న వార్త వినియోగదారుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఆపిల్ ఫోల్డబుల్ ఐఫోన్ మార్కెట్లో కొత్త అవకాశాలను తెరిచి, యూజర్లకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుందని నివేదిక పేర్కొంది. ఇటీవల డీఎస్‌సీసీ (డిస్‌ప్లే సప్లై చైన్ కన్సల్టెంట్స్) నివేదిక 2019 నుంచి 2023 వరకు ప్రతి సంవత్సరం 40 వృద్ధి చెందుతున్న తర్వాత.. 2024లో మార్కెట్ కేవలం 5శాతం పెరుగుతుందని అంచనా వేస్తూ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సవాళ్లను హైలైట్ చేసింది. 2024లో థర్డ్ క్వార్టర్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లేల డిమాండ్ సంవత్సరానికి 38శాతానికి తగ్గింది. ఫ్లెక్సిబుల్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే మిలియన్ల సార్లు ఫోల్డ్ చేసినా ఎలాంటి నష్టం లేకుండా పని చేస్తుంది. ఆపిల్ కొత్త డిజైన్.. ప్రస్తుత ఐఫోన్ ఫీచర్స్, కొత్త ఫోల్డింగ్ మెకానిజానికి జోడించడం ద్వారా ఓ ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ అందించనున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ అందుబాటులోకి వస్తే మార్కెట్‌పై భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆపిల్ ఉత్పత్తులు మార్కెట్లకు భారీగా డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే.

కింగ్‌ఫిషర్ టవర్స్‌లో కోట్లు ఖరీదైన



ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన ఇన్ఫీ నారాయణమూర్తి

ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్ ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరు లోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్ లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి. 2010లో ప్రాజెక్ట్ మొదటిసారి ప్రారంభించబడినప్పుడు, ఫ్లాట్‌లు చదరపు అడుగులకు రూ.22,000 చొప్పున అమ్ముడయ్యాయి. ప్రస్తుతం మూర్తి చదరపు అడుగు రూ.59,500తో కొనుగోలు చేసినట్లు తెలిసింది.



మిత్రమా డిసెంబర్ 31 వరకు చివరి అవకాశం లేకుంటే రూ.10 వేల పెనాల్టీ!

ఆదాయపు పన్ను దాఖలు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్‌ను తెలుసకోవడం చాలా ముఖ్యం. చిన్నపాటి పొరపాట్లు చేసినా పన్ను చెల్లింపుదారులు ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. జూలై 31, 2024 ఆదాయపు పన్ను దాఖలుకు చివరి తేదీ ఉండేది. ఈ తేదీని మిస్ అయిన వ్యక్తులు తప్పనిసరిగా డిసెంబర్ 31, 2024లోపు ఆలస్యమైన రిటర్న్‌ను ఫైల్ చేయాలి. దీని కోసం (2024-25 పన్ను దాఖలు) ఆలస్యంగా పన్ను దాఖలు రుసుము రూ.5,000 చెల్లించాలి. అన్నింటిలో మొదటిది. వాపసు ఆలస్యం ఏమిటి? దీనికి పెనాల్టీ ఎంత? మీరు పన్నులు వేయకపోతే ఏమి జరుగుతుందో చూద్దాం. ముందుగా వాయిదా వేసిన ఆదాయపు పన్ను అంటే ఏమిటి? పెనాల్టీ మొత్తం గురించి చూద్దాం.

ఆలస్యమైన ఆదాయపు పన్ను...

ఆలస్యమైన ఆదాయపు పన్ను ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(1) కింద వర్తిస్తుంది. ఇది గడువు తేదీకి లేదా అంతకు ముందు చెల్లింపులు చేయని ఆదాయాన్ని సూచిస్తుంది. ఇది సెక్షన్ 139(4) కింద ఆలస్యమైన ఆదాయంగా పరిగణించబడుతుంది. జూలై 31, 2024 2023-2024 సంవత్సరానికి ఆదాయపు పన్ను ఆలస్యంగా దాఖలు చేయడానికి చివరి తేదీ. పన్ను చెల్లింపుదారులు ఈ సమయానికి వారి వ్యక్తిగత లేదా కార్పొరేట్ ఆదాయపు పన్ను రిటర్న్‌లను అంచనా వేసి దాఖలు చేసి ఉండాలి.

చివరి తేదీ ఏమిటి?

ఆలస్యంగా పన్ను దాఖలు చేయడానికి డిసెంబర్ 31చివరి తేదీ. మీరు ఈ తేదీలోపు మీ పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాలి. లేకుంటే పన్ను దాఖలు చేసిన వారికి రూ.10 వేలకు పైగా జరిమానా విధిస్తారు. అంటే మీ ఆదాయం రూ.5 లక్షలు దాటితే పన్ను చెల్లించకుంటే ఈ జరిమానా విధిస్తారు. అలాగే, పన్ను చెల్లింపు ఆలస్యంగా రూ.5 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఆలస్యమైన ఆదాయపు పన్నును ఎలా ఫైల్ చేయాలి? ఆదాయపు పన్ను శాఖ పన్ను ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్‌కి వెళ్లండి. మీ పాన్ నంబర్‌తో లాగిన్ కావాలి. ఐటీఆర్ ఫారమ్‌పై క్లిక్ చేయండి. తగిన ఫారమ్‌ను ఎంచుకుని, ఆదాయ సమాచారాన్ని అందించండి.

మార్కెట్లోకి హోండా థర్డ్ జనరేషన్ అమేజ్ రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం

ప్రముఖ కార్ల తయారీ సంస్థ హోండా ఇండియా తన థర్డ్ జనరేషన్ సబ్ కంపాక్ట్ అమేజ్ కారు దేశీయ మార్కెట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.7.99 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభమై రూ.10.89 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకూ పలుకుతుంది. ఇవీ ఇంట్రడ్యూసరీ ధరలు అని, 45 రోజుల వరకూ బుకింగ్ చేసుకునే వారికి ఈ ధరలు వర్తిస్తాయి. వీ, వీఎక్స్, జడ్ఎక్స్ వేరియంట్లలో న్యూ అమేజ్ లభిస్తుంది. న్యూ మారుతి సుజుకి డిజైర్, హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్ వంటి పాపులర్ కంపాక్ట్ సెడాన్‌లతో పోటీ పడుతుంది. సెకండ్ లెవల్ అడాస్ షూట్ తో వస్తున్న హోండా అమేజ్ అత్యంత పాపులర్ కారు. కొల్లిషన్ మిటిగేషన్ బ్రేకింగ్, ఆటో హై బీం, అడ్వాన్స్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్, రోడ్ డిపార్చర్ మిటిగేషన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఆసక్తి గల కస్టమర్లు ఆన్‌లైన్‌లో గానీ, సమీప డీలర్ల వద్ద గానీ బుక్ చేసుకోవచ్చు. 2025 జనవరి నుంచి డెలివరీలు ప్రారంభిస్తారు. హోండా న్యూ అమేజ్ కారు 1.2 లీటర్ల, ఫోర్ సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ తదితర ఫీచర్లు ఉంటాయి. హోండా లేన్ వాచ్ కెమెరా ఉంటుంది. ఇది బ్లైండ్ స్పాట్ మానిటర్ మాదిరిగా పని చేస్తుంది.



హోండా అమేజ్ వీ వేరియంట్ ఇలా

హోండా అమేజ్ వీ వేరియంట్ ఎంట్రీ లెవెల్ కారు. పవర్ అడ్జస్టబుల్, బాడీ కలర్డ్ ఓఆర్వీఎంస్ విత్ ఎల్ఈడీ టర్న్ ఇండికేటర్స్, 8-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ విత్ వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, సెమీ డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ క్లస్టర్, 7- అంగుళాల ఎంఐడీ ఉంటాయి. వాయిస్ కమాండ్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, మాన్యువల్ ఎయిర్ కండిషనింగ్, స్టీరింగ్ మౌంటెడ్ కంట్రోల్స్, 4-స్పీకర్ సౌండ్ సిస్టమ్, టిల్ట్ స్టీరింగ్ అడ్జస్ట్, 14 అంగుళాల స్టీల్ వీల్స్ విత్ కవర్స్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్ విత్ ఎల్ఈడీ డీఆర్ఎల్స్, ఎల్ఈడీ టెయిల్ లైట్స్, షార్క్ ఫిన్ యాంటినా ఉంటాయి. హోండా అమేజ్ వీ వేరియంట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ రూ.9.20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.

ఫ్యాబ్రిక్ అప్ హోల్‌స్టరీ, రేర్ ఆర్మ్ రెస్ట్ విత్ కప్ హోల్డర్స్, పెడల్ షిఫ్టర్స్ (సీవీటీ), కీ లెస్ ఎంట్రీ, ఎలక్ట్రికల్ ట్రంక్ లాక్ విత్ కీలెస్ రిలీజ్, ఆల్ ఫోర్ పవర్ విండోస్, 6 ఎయిర్ బ్యాగ్స్, ఏబీఎస్ విత్ ఈబీడీ, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ (ఈఎస్సీ), ట్రాక్షన్ కంట్రోల్, డే / నైట్ ఇన్ సైడ్ రేర్ వ్యూ మిర్రర్, 3- పాయింట్ సీట్ బెల్ట్స్, హెడ్ రీస్ట్రెంట్స్ ఫర్ ఆల్ సీట్స్, హిల్ స్టార్ట్ అసిస్ట్, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ మౌంట్స్, రేర్ పార్కింగ్ సెన్సర్లు అండ్ కెమెరాలు ఉంటాయి.

హోండా అమేజ్ వీఎక్స్ ఇలా

హోండా అమేజ్ మిడ్ స్పెషిఫికేసన్ వీఎక్స్ ట్రిమ్ కారు మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.9.10 లక్షలు (ఎక్స్ షోరూమ్), సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ రూ.10 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. అదనంగా ఎల్ఈడీ ప్రొజెక్టర్ ఫాగ్ లాంప్స్, 15-అంగుళాల అల్లాయ్ వీల్స్, పవర్ ఫోల్డింగ్ వింగ్ మిర్రర్స్ తోపాటు సాటిన్ మెటాలిక్ గార్నిష్ ఆన్ డాష్ బోర్డ్, పుష్ స్టార్ట్ అండ్ స్టాప్ బటన్, ఆటో హెడ్ ల్యాంప్స్, వైపర్స్, రేర్ డీఫాగర్, రిమోట్ ఇంజిన్ స్టార్ట్ (సీవీటీ), ఆటో క్లైమేట్ కంట్రోల్ విత్ మ్యాక్స్ కూల్ మోడ్, రేర్ ఏసీ వెంట్స్, వైర్ లెస్ చార్జర్, కనెక్టెడ్ కార్ టెక్ విత్ అలెక్సా కంపాటిబిలిటీ, టూ అడిషనల్ ట్వీటర్లు, రేర్ వ్యూ కెమెరా, లేన్ వాచ్ కెమెరా ఉంటాయి.

రూ.9.70 లక్షల నుంచి అమేజ్ జడ్ఎక్స్

టాప్ స్పెక్ జడ్ఎక్స్ ట్రిమ్ కారు డ్యుయల్ టోన్ 15-అంగుళాల వీల్స్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్ వంటి హోండా సెన్స్ అడాస్ ఫీచర్లు, ఆటోమేటిక్ ఎమర్జెన్సీ బ్రేకింగ్ సిస్టమ్, లేన్ కీపింగ్ అసిస్ట్, ఆటో హై బీం తదితర ఫీచర్లు ఉంటాయి. రేడియంట్ రెడ్ మెటాలిక్, ఒబ్సిడియన్ బ్లూ పెరల్, గోల్డెన్ బ్రౌన్ మెటాలిక్, మీటరాయిడ్ గ్రే మెటాలిక్, లునార్ సిల్వర్ మెటాలిక్, ప్లాటినం వైట్ పెరల్ రంగుల్లో అమేజ్ కారు లభిస్తుంది. 1.2 లీటర్ల 4-సిలిండర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ వేరియంట్లలో లభిస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 90 హెచ్పీ విద్యుత్ %-% 110 ఎన్ఎం టార్చ్ వెలువరిస్తుంది. సీవీటీ మోడల్ కారు లీటర్ పెట్రోల్ పై 19.46 కి.మీ, 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ 18.65 కి.మీ మైలేజీ ఇస్తుంది. మూడేండ్లు స్టాండర్డ్ వారంటీతోపాటు దాన్ని అపరిమిత దూరంతోపాటు ఏడేండ్ల వరకూ పొడిగించుకునే అవకాశం ఉంటుంది. అప్ రైట్ గ్రిల్లె, ట్విన్ పాడ్ ప్రొజెక్టర్ హెడ్ లైట్స్, సింపుల్ అండ్ నీట్ బంపర్ డిజైన్ విత్ ప్రొజెక్టర్ ఫాగ్ ల్యాంప్స్ తదితర ఫీచర్లు ఉంటాయి.

సరికొత్త మ్యూచువల్ ఫండ్ ఇన్వెస్ట్ చేస్తే లాభాల పంటే




ఇది ఒక ఈక్విటీ ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక. యూనియన్ మ్యూచువల్ ఫండ్ తన కొత్త ఫండ్ ఆఫర్ %-% యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఊపందుకుంటున్న స్టాక్‌లలో పెట్టుబడి వ్యూహాన్ని అనుసరించి, ఫ్యాక్టర్-బేస్డ్ ఇన్వెస్టింగ్‌లోకి ప్రవేశించడాన్ని ఇది సూచిస్తుంది. మొమెంటం ఫండ్ నవంబర్ 28, 2024 నుండి సభ్యత్వాల కోసం ఓపెన్ చేయగా, ఇప్పుడు ముగియనున్నట్లు ప్రకటించింది. ఫండ్ (న్యూ ఫండ్ ఆఫర్) నవంబర్ 28న సబ్‌స్క్రిప్షన్‌ల కోసం ప్రారంభించగా, డిసెంబర్ 12, 2024న క్లోజ్ కానుంది. అయితే సబ్‌స్క్రిప్షన్‌లు కేటాయింపు నుండి 5 పని దినాలలోపు తిరిగి తెరవనున్నారు. యూనియన్ యాక్టివ్ మొమెంటమ్ ఫండ్ ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్. మొమెంటం థీమ్‌ను అనుసరించే స్కీమ్. ఇది మొమెంటం చూపించే స్టాక్‌లలో పెట్టుబడి పెడుతుంది. యూనియన్ యాక్టివ్ మొమెంటం ఫండ్, యాజమాన్య పరిమాణాత్మక నమూనాను అనుసరిస్తుంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడానికి నియమ నిబంధనలతో అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. మొమెంటంకు సంబంధించిన వివరాలను అందిస్తుంది. అయితే ఈ పెట్టుబడులు పూర్తిగా నియమ నిబంధనలపై ఆధారపడి ఉంటాయి. ఇందులో ఇన్వెస్ట్ చేయడం, పెట్టుబడిదారులకు లాభాలు అందించడం, వారి సమస్యలను సులభతరం చేస్తుంది. అంతేకాదు పెట్టుబడులపై నిరంతరం పర్యవేక్షిస్తుందని కో-ఫండ్ మేనేజర్ గౌరవ్ చోప్రా తెలిపారు. ఇది ఒక ఈక్విటీ ఫండ్ లాంటిది. ఇందులో కొన్ని ఫండ్స్ సమ్మేళాలను కలిగి ఉంటుంది. అందులో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ లాభాలు పొందవచ్చు. యాక్టివ్ మమూమెంట్ ఫండ్ ప్రణాళిక 15 ఏళ్లుగా పలు రకాల ఫండ్స్ ఫాలో అవుతూ యూనియన్ యాక్టివ్ ఫండ్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. ధర పెరుగుదల, స్థిరమైన లాభాలు, ఈక్విటి మొదలైన వాటితో ట్రస్ట్ ముందుకు సాగుతోంది. అంతేకాకుండా ఈ ట్రస్ట్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని చేకూరుస్తోంది. ఈ ఫండ్ పెట్టుబడిదారులకు సరైన స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేయడానికి మంచి వ్యూహాలను అందిస్తుంది. అలాగే ఈ ఫండ్‌లో పెట్టుబడులపై పూర్తిగా నియమ నిబంధనలతో ఉంటాయి. సంజయ్ బెంబాల్కర్, హెడ్ ఈక్విటీ జోడించారు, "మొమెంటం పెట్టుబడిదారులు ఎలా వ్యవహరిస్తారు అనే దాని గురించి ఈక్విటీ హెడ్ సంజయ్ బెంబాల్కర్ మాట్లాడారు. ఇన్వెస్టర్లకు సరైన సమాచారం అందించడం, స్టాక్ ధరలను పెంచడం, పెట్టుబడిదారులు లాభాలు అర్జించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి. అన్ని స్కీమ్ సంబంధిత వివరాలు పూర్తిగా తెలుసుకొని ఇన్వెస్ట్ చేయడం మంచిది.

వికారాబాద్ కుర్రోడి సత్తా రూ.2 కోట్ల ప్యాకేజీతో అమెజాన్‌లో కొలువు



తెలంగాణ కుర్రోడు దిగ్గజ వ్యాపార సంస్థ అమెజాన్ లో భారీ ప్యాకేజీతో కొలువు దక్కించుకున్నాడు. ఎక్కడో మారుమూల గ్రామంలో చదువుకుని అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచిన అమెజాన్ లో ఉన్నత కొలువు దక్కడంటై గ్రామస్థులతో పాటు, తల్లిదండ్రులు సైగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. తెలంగాణ రాష్ట్రంలో మారుమూల ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఏకంగా గ్రోబల్ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్‌లో ఏడాదికి రూ.2 కోట్ల వార్షిక ప్యాకేజీతో కొలువు దక్కించుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పటికే ఆఫర్ లెటర్ కూడా అందుకున్నాడు. ఈ క్రమంలో సోమవారం నుంచి ఉద్యోగంలో చేరేందుకు సిద్ధమయ్యాడు. అతనెవరో.. ఏం చదువుకున్నాడో.. ఆ వివరాలు మీకోసం.. వికారాబాద్ జిల్లాలోని బొంరాస్‌పేట మండలం తుంకిమెట్ల గ్రామానికి చెందిన అర్బాజ్ ఖురేషీ గురించే మనం చర్చిస్తుంది. అర్బాజ్ ఖురేషీకి చిన్నప్పటి నుంచే చదువుపై మక్కువ ఎక్కువ. ఐబీటీ పట్నాలో బీటెక్‌లో సీటు దక్కించుకున్న అర్బాజ్ ఖురేషీ 2019లో ఖురేషీ కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ డిగ్రీ పూర్తి చేశాడు. బీటెక్ మూడో ఏడాదిలో ఉండగానే.. ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ మెషిన్ లెర్నింగ్ ఎక్స్‌ఫర్ట్ గేల్ డయాస్ వద్ద 3 నెలలు ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేశాడు. ఆ తర్వాత బెంగళూరులోని మైక్రోసాఫ్ట్ రీసెర్చ్‌లో ఉద్యోగం రావడంతో.. అక్కడ రెండేళ్ల పాటు జాబ్ చేశాడు. అనంతరం అమెరికాకు వెళ్లి, అక్కడ యూనివర్సిటీ ఆఫ్ మసాచుసెట్స్ నుంచి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%మా×%), మెషిన్ లెర్నింగ్‌లో ఎంఎస్ పూర్తి చేశాడు. తాజాగా ప్రఖ్యాత వ్యాపార దిగ్గజం అమెజాన్ ఐటీ సంస్థలో కొలువు దక్కించుకున్నాడు. ఏకంగా రూ.2 కోట్ల వార్షిక వేతనంతో సోమవారం నుంచి విధుల్లో చేరనున్నాడు. ఖురేషీ తండ్రి యాసిన్ ఖురేషీ కూడా తెలంగాణలో ఎక్సైజ్ జాయింట్ కమిషనర్‌గా ప్రస్తుతం పని చేస్తున్నారు. అర్బాజ్ ఖురేషీకి దక్కిన అరుదైన అవకాశం పట్ల తల్లిదండ్రులతో పాటు, గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

త్వరలో ఐపీఓకు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా



దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ ఎల్‌జీ అనుబంధ ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా త్వరలో ఐపీఓకు రానున్నది. ఇందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ'కి ముసాయిదా పత్రాలు సమర్పించింది. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపంలో ఈ ఐపీఓ జరుగబోతున్నది. రూ.15,237 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళుతోంది. ఈ ఐపీఓలో ఎల్‌జీ ప్రమోటర్ సంస్థ 'ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐఎన్సీ 10.18 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. మోర్గాన్ స్టాన్లీ, యాక్సిస్ క్యాపిటల్, బోఫా సెక్యూరిటీస్, సిటీ గ్రూప్ బుక్, జేపీ మోర్గాన్ సంస్థలు ఐపీఓ మేనేజర్లుగా వ్యవహరిస్తాయి. దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27 వేల కోట్ల నిధులు సేకరించిన కొన్ని రోజులకే ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా ఐపీఓకు వెళ్లడం ఆసక్తికర పరిణామం. దేశంలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.. వాషింగ్ మిషన్లు, టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు విక్రయిస్తున్నది.

25 ఏళ్లు.. రూ.85 లక్షల కోట్లు

ఎఫ్‌డీఐలకు అడ్డాగా భారత్.. డీపీఐఐటీ



సరళీకృత ఆర్థిక విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు భారత్ కేంద్రంగా మారుతోంది. 2000 సంవత్సరం సెప్టెంబరు నుంచి 2024 సెప్టెంబరు మధ్య కాలంలో మన దేశం 1,03,340 కోట్ల డాలర్ల (సుమారు రూ.84.5 లక్షల కోట్లు) ఎఫ్‌డీఐని ఆకర్షించింది. పారిశ్రామిక, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డీపీఐఐటీ) ఆదివారం ఇందుకు సంబంధించిన గణాంకాలు విడుదల చేసింది. ఈక్విటీ పెట్టుబడులు, ఆ పెట్టుబడులపై వచ్చిన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టడం, ఇతర మూలధన పెట్టుబడులన్నీ ఎఫ్‌డీఐ కోవలోకి వస్తాయి. ఈ పాతికేళ్లలో మన దేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో 25 శాతం ఒక్క మారిషస్ నుంచే రావడం విశేషం. సింగపూర్ (24 శాతం), అమెరికా (10 శాతం), నెదర్లాండ్ (7 శాతం), జపాన్ (6 శాతం), యూకే (5 శాతం), యూఏఈ (3 శాతం) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.